# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

ISO 9001:2015 Certified Service Organization రిజిస్టర్డ్ నెం.113/2024

# వార్తా వాహిని

2025 జూలై నెల కాపీ

## నెలవారీ పత్రిక



An.Vasavi Jagruti*VJF
Dr. తిరివీధి వేణుగోపాల్
వాసవి జాగృతి ఇంటర్నేషనల్ ఫౌండర్ అధ్యక్షులు

- డాక్టర్స్ డే, ఛార్టర్ ఎకౌంటెంట్స్ డే వేడుకలు
- వ్యాపారస్తుల దినోత్సవం
- నూతనంగా స్టార్ ట్రైనింగ్ ప్రోగ్రామ్
- నూతన క్లబ్‌ల ఆవిష్కరణ
- ఆషాడ మాసం సందర్భముగా అమ్మవారికి సారె
- తొలి ఏకాదశి వేడుకలు
- జోరుగా వేస్ట్ To బెస్ట్
- అమ్మకు వందనం
- లాయర్స్ డే వేడుకలు
- గురుపౌర్ణమి
- మొదలైన గుడ్‌విల్ విజిట్స్
- అరుణాచల దర్శనం మరియు నూతన సభ్యత్వాలు









మన సంస్థ యొక్క సోషల్ మీడియాని ఫాలో అవ్వండి
VASAVI JAGRUTI INTERNATIONAL

వాసవి జాగృతి ఇంటర్నేషనల్
17-175, ఇంద్రప్రస్థ, ఏలూరు.
9281044599
9281144599

VASAVI JAGRUTI INTERNATIONAL

Regd no.113/2024

# శ్రీ వాసవీ ప్రార్థనా గీతం

ఓ జగజ్జననీ, శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ... ॥ ఓ జగజ్జననీ ॥
సమైక్యతే బంధంగా, సేవే పరమావధిగా, సుఖ, శాంతులు ఇలలో
కలకాలం విలసిల్లగా... మానవతా, సహకారం, దాతృత్వం,
చేయూతలు నరనరాన ప్రవహించి... జగతి ప్రగతి వికసించగా
నీవే ఆలంబనగా, నీ నామమే స్ఫూర్తిగా, శంఖమూది
ప్రపంచ జాగృతి స్వరమే పలికించగా...
ఓ జగజ్జననీ శ్రీ వాసవీ, హే విశ్వరూపిణీ, కరుణ వాహినీ,
ఓ కరుణ వాహినీ
జయ జయ జయహే వాసవీ, జయహో జయ వాసవీ
జయ గీతిక పాడుతూ, జన జాగృతి చేయనీ...*

రచన : "కవిరత్న" డా॥చింతల శ్రీనివాస్ **

# VASAVI JAGRUTI INTERNATIONAL

Regd no.113/2024

## ప్రతిజ్ఞ

విశ్వమాత శ్రీ వాసవి అమ్మవారి బిడ్డలమైన మేము నిస్వార్థ చింతనతో, నిష్పక్షపాతంగా సమాజ శ్రేయస్సుకై కృషి చేస్తూ కులాలతో, మతాలతో, ప్రాంతాలతో, వర్గాలతో సంబంధం లేకుండా అందరికీ సేవలు అందిస్తూ స్నేహ, సేవ భావాలను పెంపొందిస్తూ ఉత్తమ నాయకులుగా ఆదర్శంగా నిలుస్తామని ఆర్యవైశ్య జాతి ఐక్యతా విలువలను జాగృత పరుస్తూ నా కుటుంబంతో కలిసి సానుకూల భావాలతో కృషి చేస్తానని నా మనస్సాక్షిగా ప్రతిజ్ఞ చేయుచున్నాను.

జైవాసవి...

రచన : An.నారాయణం తులసి స్వప్న

### వాసవి గాయిత్రి మంత్రం

ఓం వాసవాంబాయ విద్మహే:
కుసుమ పుత్రైశ్చ ధీమహి:
తన్నో వాసవి ప్రచోదయాత్

### వాసవి మూల మంత్రం

ఓమ్ హ్రీమ్ శ్రీమ్ క్లీమ్ ఐమ్ గ్లామ్
వమ్ వాసవి కన్యకే మహ్యాం
సర్వ సౌభాగ్యం వాసవి దేవ్యే నమః

# VJI Head Board



An. Vasavi Jagruti *VJF

**Dr. Tiriveedi Venugopal**

International Founder President



An. Golden *VJF

**Nagasuri Murali Mohan Rao**

International Executive Vise President





An. VJF *

**Nadella Srinivasalu**

International Secretory

An. 4*VJF

**Dr. Sunku Chandra Sekhar Gupta**

International Treasurer

# VJI Chairmans



**An. C.S. Kumar**

Chairman for Membership Growth



**An. Chekka Prakash**

Chairman for Disciplinary



**An. VJF* Gudipati Ramesh Babu**

Chairman for VJF & Business Day



**An. Sure Chenchaiah**

Chairman for Sahakari



**An. Tummala Sai Nagabushanam**

Chairman for Trainings



**An. Addagalla Suneetha Devi**

Chairman for Vasavi Vyapar Vikas



**An. Amara Venkata Subbarao**

Chairman for kalyanamasthu

# VJI CHARTER GOVERNORS



**District V001J**
An. Alamuri Amarnadh



**District V002J**
An. Srikakulapu Kali Krishna



**District V003J**
An.Sreenadhu Venkata Madhava



**District V004J**
An. Badam N.V.Kamala Sri



**Guntur District**
An. Ranga Ratnasri



**East Godavari District**
An.Nagumalli Rajarao



**Kurnool District**
An. B. Shyam Sundar Gupta



**Prakasam District**
An. Sadu V. Praveen Kumar



**Chitoor District**
An. Grandhe Kanakaraj Manohar

# Calendar Of Events 2025-2026

| | | | |
|---|---|---|---|
| 1. | April 1st 2025 | Tuesday | Summer Water Camps |
| 2. | April 23rd 2025 | Wednesday | INP Marriage Day |
| 3. | May 7th 2025 | Wednesday | Ammavari Jayanthi |
| 4. | June 21st 2025 | Saturday | Yoga Day |
| 5. | July 14th 2025 | Monday | Business Day |
| 6. | August 3rd 2025 | 1st Sunday | Friendship Day |
| 7. | August 15th 2025 | Friday | Independence Day |
| 8. | September 5th 2025 | Friday | Teachers Day |
| 9. | October 2nd 2025 | Thursday | Gandhiji Jayanthi |
| 10. | November 22nd 2025 | Saturday | Founders Birthday |
| 11. | December 15th 2025 | Wednesday | Potti Sriramulu Vardhanti |
| 12. | December 21st 2025 | 3rd Sunday | Sports Meet |
| 13. | January 4th 2026 | Sunday | Rangoli Competition |
| 14. | January 20th 2026 | Tuesday | Atmarpana Dinotsavam |
| 15. | January 26th 2025 | Monday | Republic Day |
| 16. | January 30th 2026 | Friday | Gandhiji Vardhanthi |
| 17. | February 15th 2026 | Sunday | Maha Sivaratri |
| 18. | March 8th 2026 | Sunday | Women's Day |
| 19. | March 16th 2026 | Monday | Potti Sriramulu Jayanthi7 |
| 20. | March 19th 2026 | Thursday | Ugadi-VJI Formation Day |

# VJI COACHES



**An.Swapna Potta**



**An.Thanguturu Sruthi**



**An.Narayanam Thulasi**

Sw



**An.Ratnasri Ranga**



**An.Nadella Sreenivasulu**



**An.Grandhi Gangadhara Praveen**



**An.Sanchitha Annavarapu**

# VJI TRAINERS



An. N.R.C.S Nageswara Rao (Naresh)



An. Vutukuri Kiran Kumar



An. Nulu Mohankumar



An. Sadhu Venkata Praveen Kumar



An. Revathi Gudiguntla



An. Ranga Chandra Sekhar



An. K. Gouri Shanker



An. Kolla Santhi



An. Dr. P. Vasavi Devi



An. Gunda Naga Supraja



An. Donthu Naresh

## డాక్టర్స్ డే మరియు చార్టెడ్ అకౌంటెంట్ డే వేడుకలు

వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ వారి ఆధ్వర్యం లో డాక్టర్స్ డే సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ నాగ లక్ష్మి మరియు సభ్యులు కలిసి కరుణ పిల్లల హాస్పిటల్ లోని డాక్టర్ జి గంగాధర్ గారికి చిరు సత్కారం చేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యం లో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మి దుర్గా మరియు సభ్యులు కలిసి చార్టెడ్ అకౌంటెంట్ల ఆఫీస్ లో పని చేస్తున్న ఆర్యన్ శ్రీ జోష్న గారికి శాలువా తో సత్కరించారు.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి విజయవాడ వారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా కృష్ణలంకలోని 35 సంవత్సరములు నుంచి పేద ప్రజలకు అందుబాటులో ఉండేటట్టుగా వైద్యం చేస్తున్న డాక్టర్ సదాశివమ్ గారి నీ సత్కరించారు.





వాసవి జాగృతి క్లబ్ అజిత్ సింగ్ నగర్ వారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ సింహాద్రి వేణు గోపాల్ మరియు సభ్యులు కలిసి హర్ష తేజ హాస్పిటల్ అధినేత డాక్టర్ సురేష్ కుమార్ గారి నే సత్కరించుకున్నారు .



వాసవి జాగృతి క్లబ్ సౌభాగ్యలక్ష్మి విజయవాడ క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోనుగుంట్ల మీనాక్షి మరియు సభ్యులు కలిసి చార్టెడ్ అకౌంటెంట్ డే మరియు డాక్టర్స్ డే సందర్భంగా డాక్టర్ ఎక్కలి జ్యోతి గారికి సన్మానం చేశారు.



వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండపు రాధ మరియు క్లబ్ సభ్యులు కలసి లక్ష్మీ నర్సింగ్ హోమ్ అధినేత డాక్టర్ చిగురుపాటి లక్ష్మీనారాయణ గారిని సత్కరించుకున్నారు.



వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో చార్టెడ్ అకౌంట్ డే సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండపు రాధ మరియు క్లబ్ సభ్యులు కలసి సురేష్ బాబు అండ్ కంపెనీ సీఏ సుంకర అక్కయ్య నాయుడు గారిని సత్కరించుకున్నారు.



వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో ప్రపంచ వ్యవసాయ దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండపు రాధ మరియు క్లబ్ సభ్యులు కలసి కొంచెనపల్లి గ్రామంలో పుదీనా పండించే రైతు గౌర శేషయ్య గారిని సత్కరించుకున్నారు.

వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరి కృష్ణ మరియు క్లబ్ సభ్యులు కలిసి గవర్నమెంట్ హాస్పిటల్ లో పనిచేస్తున్న ఆర్యన్ డాక్టర్ సుధాకర్ గారిని సత్కరించుకున్నారు.






వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో డాక్టర్స్ డే సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ వనమా కనక రత్నం మరియు క్లబ్ సభ్యులు కలిసి క మమతా హాస్పిటల్ అధినేత డాక్టర్ అరుణ కుమారి గారిని సత్కరించుకున్నారు.

## మేలు చేసే మెంతి

మెంతి కూరని దీపనీ అంటారు. జఠరాగ్ని రాజిల్లజేస్తుంది కాబట్టి దీనికి ఈ పేరు వచ్చింది. మెంతి కూర చేదుగా ఉంటుంది కానీ ఆరోగ్యానికి చాలా మంచిది. మేదస్సుని పెంపు చేస్తుంది కాబట్టి మెంతికూరను 'మేథీ' అని కూడా అంటారు. దీనిని కొన్ని ప్రాంతాల్లో జ్యోతి అని కూడా పిలుస్తారు. దీనివల్ల మనకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి.. అవేమిటో చూద్దాం....



- మెంతి కూర నాలుక మీద జిగురును తొలగిస్తుంది. నాలుకకు రుచి తెలిసేలా చేస్తుంది.
- వాత వ్యాధులతో బాధపడేవారికి ఇది మంచి ఔషధం ఇది వేడిని పెంచుతుంది. అదే సమయంలో ఇది ఎసిడిటి పెంచుతుంది. అందువల్ల దీనిని కొద్దిగా తింటేనే మంచిది.
- అన్నం సహించటం లేదని సరిగ్గా తిండి అరగని వారికి మెంతికూర నోటికి రుచిని కలిగిస్తుంది.

## STATUES



విగ్రహాలు కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007
Mobile:9281144599,9281044599

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## ఆషాడమాసం సందర్భంగా అమ్మవారికి పసుపు కుంకుమలు





వాసవి జాగృతి క్లబ్ ఫౌండర్స్ విజయవాడ వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ వనమా కనకరత్నం మరియు సభ్యులు కలిసి 2-7-25 న ఆషాడమాసం సందర్భంగా కనకదుర్గమ్మ అమ్మవారికి పసుపు కుంకమ తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో జిల్లా గవర్నర్ ఆలమూరి అమరనాథ్, జిల్లా కార్యదర్శి ఆర్యన్ సిల్వర్ * VJF అప్పన సాయిబాబు, మధురవాణి, మరియు జిల్లా కోశాధికారి వాకచర్ల ప్రశాంత్ కుమార్, డిప్యూటీ గవర్నర్ వనమా విశ్వేశ్వరరావు పాల్గొన్నారు.






వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో 3-7-2025 శుక్రవారం ఆషాడమాసం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి శ్రీ కాళీమాత అమ్మవారి ఆలయంలో అమ్మవారిని దర్శించుకొని పసుపు కుంకుమ సమర్పించారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యంలో 5-7-2025 శనివారం ఆషాడమాసం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ అమ్మవారికి క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మీ దుర్గా, ట్రెజరర్ ఆర్యన్ పులిపాటి సునీత మరియు సభ్యులు కలిసి అమ్మవారికి చీర, పసుపు, కుంకుమ సమర్పించారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యంలో 10-7-25 గురువారం పౌర్ణమి సందర్భంగా లక్ష గౌరమ్మలు కార్యక్రమం జరిగింది. ఆ కార్యక్రమానికి క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మీ దుర్గా మరియు సభ్యులు కలిసి 12,769 పసుపు గౌరమ్మ లను తయారు చేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి విజయవాడ వారి ఆధ్వర్యంలో 9-7-2025 గురువారం ఆషాడమాసం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోనుగుంట్ల మీనాక్షి మరియు సభ్యులు కలిసి శ్రీ వాసవి లలితా పరమేశ్వరి అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యంలో 9-7-25 బుధవారం లక్షగౌరమ్మలు కార్యక్రమం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోనుగుంట్ల మీనాక్షి దుర్గా మరియు సభ్యులు కలిసి పసుపుతో గౌరమ్మను తయారు చేశారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యంలో 9-7-25 బుధవారం గౌరమ్మలు కార్యక్రమం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోనుగుంట్ల మీనాక్షి దుర్గా మరియు సభ్యులు కలిసి పసుపుతో గౌరమ్మను తయారు చేశారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో 13 వ సంవత్సర శాకంబరి మహోత్సవముల సందర్భంగా 09-07-2025 బుధవారం క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధాగుప్తా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన జిల్లా కార్యదర్శి ఆర్యన్ గోల్డెన్ * VJF అప్పన సాయిబాబు, ఆర్యన్ బెల్లంకొండ పార్వతీ దేవి మరియు సభ్యులు కలిసి అమ్మవారి గాజుల పూజ కొరకు 20 పాకెట్ల గాజులను అందచేశారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యంలో గురువారం10-7-25 క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మీ దుర్గా మరియు సభ్యులు కలిసి గురు పౌర్ణమి సందర్భంగా పెదపులిపాక లో శ్రీ విజయ రాజేశ్వరి అమ్మవారి గుడిలో హోమం చేయటానికి నిమిత్తం మన క్లబ్ తరపున ట్రెజరర్ గారైన సునీత గారు 5000 రూపాయలు సేకరించి క్లబ్ కి అందచేశారు, గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ వాసుదేవ నందగిరి స్వామీజీ గారిని కలిసి ఆయన ఆశీస్సులు తిసుకున్నారు, అక్కడ ఉన్న ముత్తైదువులందరికీ తాంబూలాలు అందచేశారు మరియు గోశాలలో గోమాతకు అరటి పండ్లు తినిపించారు, పిల్లల చేత దక్షిణామూర్తి స్వామి స్తోత్రాన్ని 108 సార్లు చదివించారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి వారి ఆధ్వర్యంలో 10-7-25 గురువారం గౌరమ్మలు కార్యక్రమం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ చెక్క వెంకట రత్నకుమారి మరియు సభ్యులు కలిసి పసుపుతో గౌరమ్మలను తయారు చేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మీ విజయవాడ విజయవాడ వారి ఆధ్వర్యంలో గురువారం 10-7-2025 ఆషాడమాసం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ అమ్మవారికి క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ టంగుటూరి వెంకట నాగలక్ష్మి, ట్రెజరర్ ఆర్యన్ తొండేపు జ్యోతిర్మయి మరియు డిప్యూటీ గా వున్న ఆర్యన్ లలితా రాణి సభ్యులు కలిసి అమ్మవారికి చీర, పసుపు, కుంకుమ సమర్పించారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి మరియు శ్రీ లక్ష్మీ వారి ఆధ్వర్యంలో గురువారం 10-7-25 ఆషాడమాసం సందర్భంగా ఇంద్రకీలాద్రిపై వెలసిన దుర్గమ్మ అమ్మవారికి శ్రీ లక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ టంగుటూరి వెంకట నాగలక్ష్మి మరియు శ్రీ ధనలక్ష్మి క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ చెక్క రత్నకుమారి సభ్యులుతో కలిసి అమ్మవారికి, పసుపు, కుంకుమ సమర్పించారు, ఈ కార్యక్రమంలో ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, కేబినెట్ సెక్రటరీ ఆర్యన్ సిల్వర్ * VJF అప్పన సాయిబాబు, ట్రెజరర్ వాకచర్ల ప్రశాంత్ జోన్ పర్సన్ తేలప్రోలు లక్ష్మి డిప్యూటీ గవర్నర్ వనమా విశ్వేశ్వరరావు డిప్యూటీ గవర్నర్ లలితా రాణి పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 24/07/2025 క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి 203 వ రోజు సేవలో భాగంగా వారాహిమాత 8వ ఆరాధనోత్సవాల్లో భాగంగా సువాసీనులకు గాజులు పంపిణీ చేశారు, అనంతరం పంచహారతి మరియు నాగహారతులను కార్యనిర్వాహకులకు శ్రీమతి గాయత్రి గారికి అందజేశారు.




వాసవి జాగృతి క్లబ్ చిత్తూరు గోల్డ్ చార్టర్ గవర్నర్ ఆర్యన్ గ్రంధి కనకరాజ్ మనోహర్, క్లబ్ ప్రెసిడెంట్ ద్వారకానాథ్ మరియు క్లబ్ సభ్యులు కలిసి స్వచ్ఛభారత్ సేవా కార్యక్రమంలో భాగంగా శివాలయంలో శుభ్రం చేశారు.



వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో ఆర్యన్ తొండపు రాధా గుప్తా గురుపౌర్ణమి సందర్భంగా శ్రీ విజయ రాజేశ్వరి అమ్మవారి ఆలయంలో జరగబోతున్న చండీ హోమాలకు సంబంధించిన ద్రవ్యాల నిమిత్తం క్లబ్ సభ్యులు మరియు భక్తుల సహకారంతో సహకరించిన విరాళాలు 26,000/- రూ|| నిర్వాహకులు ఒకే సిల్క్ అధినేత ఆర్యన్ వెంకన్నకు అందజేశారు.

## CLUB SUPPLIES













































Fridge Magnet
&Paper weight

### వివరాలు కావలసిన వారు సంప్రదించగలరు:

**Vasavi Jagruti International**, 17-175, Indraprastha Shantigram, Vatluru, Eluru-534007

Mobile:9281144599,9281044599

## గుడివాడ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారం, గుడ్ విల్ విజిట్ మరియు డిస్ట్రిక్ట్ V001J క్యాబినెట్ మీటింగ్





వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో 6-7-2025 ఆదివారవం ప్రారంభోత్సవ సందర్భంగా ఈ కార్యక్రమానికి గవర్నర్ ఆర్యన్ గోల్డెన్ * VJF ఆలమూరి అమర్నాధ్, ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆర్యన్ వాసవి జాగృతి * VJF డా. తిరివీధి వేణుగోపాల్, ఇంటర్నేషనల్ ఫస్ట్ లేడి ఆర్యన్ VJF* తిరివీధి వరలక్ష్మి, ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోల్డెన్ * VJF నాగసూరి మురళి మోహన్ రావు పాల్గొన్నారు.





వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో 6-7-2025 ఆదివారవం ప్రారంభోత్సవ సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ సేగు వెంకట ప్రసాద్ మరియు సభ్యులు కలిసి గరుకు స్తంభం ప్రతిష్ట, గోశాలకు దాణా వితరణ, గ్రైండర్ వితరణ, మొదలగు పంపిణీ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ గుడివాడ 6-7-2025 ఆదివారవం డిస్ట్రిక్ట్ గోల్డెన్ * VJF గవర్నర్ ఆర్యన్ ఆలమూరి అమర్నాధ్, డిస్ట్రిక్ట్ సెక్రెటరీ ఆర్యన్ సిల్వర్ * VJF అప్పన్న సాయిబాబు, డిస్ట్రిక్ట్ ట్రెజరర్ వారి ఆధ్వర్యం లో డిస్ట్రిక్ట్ తొలి కేబినెట్ మీటింగ్ గుడివాడ లో జరిగినది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆర్యన్ వాసవి జాగృతి * VJF డా. తిరివీధి వేణుగోపాల్, ఇంటర్నేషనల్ తొలి మహిళా ఆర్యన్ VJF * తిరివీధి వరలక్ష్మి, మరియు ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోల్డెన్ * VJF నాగసూరి మురళి మోహన్ రావు పాల్గొన్నారు ఇతర సేవా కార్యక్రమాలు చేసిన క్లబ్ అధ్యక్షులు ను మోమెంటో ఇచ్చి సత్కరించారు.

## అరుణాచల దర్శనం మరియు పుంగనూరు నూతన సభ్యత్వాలు





వాసవి జాగృతి క్లబ్ వారి ఆధ్వర్యంలో పుంగనూరు ఫార్మేషన్ లో భాగంగా ఇంటర్నేషనల్ ట్రెజరర్ ఆర్యన్ 4* VJF డా. సుంకు చంద్ర శేఖర్ గుప్తా ఐసీసీ ఆఫీసర్ ఆర్యన్ ముల్లంగి విజయ్ కుమార్ పాల్గొన్నారు. మొత్తం 9 మంది కొత్త సభ్యులను మెంబర్షిప్ లో చేర్పించారు.





వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆర్యన్ వాసవి జాగృతి * VJF డా. తిరివీధి వేణుగోపాల్ గారి పర్యాటన కార్యక్రమం లో భాగంగా తమిళనాడు లోని తిరువన్నామలై (అరుణాచలం) ఆర్యవైశ్య సంఘం వారిని కలిశారు. ఈ సందర్భంగా వారందరూ తమిళనాడులో మొదటి వాసవి జాగృతి క్లబ్ ను తిరువన్నామలై నుండే ప్రారంభించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆర్యన్ 4* VJF డా.సుంకు చంద్రశేఖర్ గుప్తా ఇంటర్నేషనల్ ట్రెజరర్ మరియు ఆర్యన్ ముల్లంగి విజయకుమార్ ఐసిసి ఆఫీసర్ పాల్గొన్నారు.





అనంతరం కుటుంబంతో కలిసి అరుణాచలేశ్వర స్వామి దర్శనం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్యన్ 4* VJF డా.సుంకు చంద్రశేఖర్ గుప్తా ఇంటర్నేషనల్ ట్రెజరర్, ఐసిసి ఆఫీసర్ ఆర్యన్ ముల్లంగి విజయకుమార్, జంగారెడ్డిగూడెం క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ ధారా శ్రీనివాస్, శ్రీమతి రోజా పాల్గొన్నారు.

# Registrations & Permissions







ISO International Organization for Standardization




TAX BENEFITS
IN INDIA
All Donations to SERUDS
are tax exempted under section
80G
OF THE INCOME TAX ACT.

NITI Aayog
DARPAN
MH/2019/0245354




**All birds find shelter during a rain. But eagle avoids rain by flying above the clouds.**

**Problems are common, but attitude makes the difference.**

**-A.P.J. Abdul Kalam**

## వ్యాపారస్తుల దినోత్సవం వేడుకలు

సమాజంలో వ్యాపారాన్ని కూడా సమాజ సేవ లా భావిస్తూ క్రమశిక్షణతో వారు బ్రతుకుతూ... పదిమందిని బ్రతికిస్తూ అమ్మవారి ఆజ్ఞ ను పాటిస్తున్న ఆర్యవైశ్య వ్యాపారస్తులకు గౌరవాన్ని కల్పించాలనే సదుద్దేశంతో JULY 14 వ తేదీని వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు వ్యాపారస్తుల దినోత్సవం గా గుర్తిస్తూ... వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారి మొట్టమొదటి ICON లో నిర్ణయం తీసుకోవడం జరిగినది.

జులై 14 వ తేదీన వాసవి జాగృతి ఇంటర్నేషనల్ సభ్యులు సంవత్సర కాలం పాటు మీకు నిత్యవసరాలు, మందులు, వస్త్రాలు, బంగారాలు, ఫ్యాన్సీ ఇలా మీ దైనందిన జీవితంలో సేవలందించి... సహకరించిన ఆర్యవైశ్య వ్యాపారస్తులకు ఆరోజు మీరు శాలువాతో గాని, కండువాతో గాని, మెమొంటోతో గాని, చిన్న బహుమతితో గాని సత్కరించి వారి యొక్క సేవలను గుర్తించి... గౌరవించాలని కోరుకుంటున్నాము.










వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి '5' మంది వ్యాపారస్తులను పరుచూరి శ్రీనివాసులు, కొప్పరపు ప్రసాదు, మిరియాల రమేష్ బాబు, సూరే సుబ్బారావు మరియు గర్రె పాండు శాలువాల తో సన్మానించారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మీ దుర్గా మరియు సభ్యులు కలిసి కిరాణా వ్యాపారస్తుడు కొలిపర్తి కోటేశ్వరరావు గారిని మరియు రైస్ మిల్ యజమాని అయిన రాయుడు గారిని సత్కరించారు.







వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శేగు వెంకట ప్రసాద్ మరియు సభ్యులు కలిసి గుడ్లవల్లేరు విజయ సూపర్ మార్కెట్ అధినేతకు, గుడివాడ లో శ్రీ దుర్గాంబిక కిరాణా మర్చంట్ ప్రో: కాళ్లేపల్లి వీర వెంకట సత్యనారాయణ బాలాజీ స్వామి గారికి మరియు కిరాణా మర్చంట్ ప్రో: వరద శివకుమార్ గారికి చిరు సత్కారం చేశారు.







వాసవి జాగృతి క్లబ్ అజిత్ సింగ్ నగర్ వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ పులికొండ హనుమంతరావు మరియు సభ్యులు కలిసి పూర్ణానందపేటలో గత 60సంవత్సరములుగా మాధవ పికిల్స్ అనే సంస్థ ప్రో: ఆర్యన్ బచ్చు మధుసూదన్ రావు శ్రీమతి కనకదుర్గ గారిని సత్కరించారు. మరియు సెక్రెటరీ ఆర్యన్ కొల్లి మల్లికార్జున కుమార్ సహకారం తో అతనికి సెల్ఫోన్ కొనిచ్చారు.

వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి విజయవాడ వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ టంగుటూరి వెంకట నాగలక్ష్మి మరియు సభ్యులు కలిసి చిరు వ్యాపార సంస్థల వారిని సత్కరించారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధాగుప్తా మరియు సభ్యులు కలిసి అఖిల్ ట్రేడర్స్ నిర్వాహకులు ఆర్యన్ తాడికొండ తిరుమల రావు, టీ స్నాక్స్ వ్యాపారి పాండు రంగారావు, పాలు, రుబ్బిన పిండ్లు మరియు నిత్యావసరాల వ్యాపారి ఆర్యన్ జొన్నలగడ్డ రామారావు, బియ్యం, డిస్పోజబుల్స్ మరియు డ్రైఫ్రూట్స్ వ్యాపారులు ఆర్యన్ సోమిశెట్టి అన్నపూర్ణ, కుమారుడు ఆర్యన్ రాజా మరియు వాసవి ట్రేడర్స్ అధినేత ఆర్యన్ చీతిరాల నాగభూషణం గార్లను వాసవీమాత పట్టు కండువా లతో సత్కరించారు మరియు గుప్పెడు బియ్యం జూట్ సంచులను బహూకరించారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి విజయవాడ వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోనుగుంట్ల మీనాక్షి మరియు సభ్యులు కలిసి ఆర్యన్ రాజ్యలక్ష్మి ఆర్యన్ మల్లికా చిరు వ్యాపార సంస్థల వారిని సత్కరించారు.

వాసవి జాగృతి క్లబ్ బనగానపల్లి వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ లక్ష్మీ శోభాదేవి మరియు సభ్యులు కలిసి చిరు వ్యాపార సంస్థల వారిని సత్కరించారు.





వాసవి జాగృతి క్లబ్ అజిత్ సింగ్ నగర్ వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ సింహాద్రి వేణుగోపాలరావు మరియు సభ్యులు కలిసి 54 సంవత్సరాలుగా వ్యాపారం చేస్తూన్న పెండేల మల్లేశ్వరరావు గారిని సత్కరించారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ చక్ర రత్నకుమారి మరియు సభ్యులు కలిసి తోటి వ్యాపారస్తులును సత్కరించారు.







వాసవి జాగృతి క్లబ్ జంగారెడ్డిగూడెం వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ దారా శ్రీనివాస్ మరియు సభ్యులు కలిసి చిరు వ్యాపార సంస్థల అయిన ఆర్యన్ హరి సాయితేజ ఆర్యన్ కనిగొల్ల కిశోర్ మరియు కంచర్ల సత్యనారాయణ సత్కరించుకున్నారు.



వాసవి జాగృతి క్లబ్ హేలపురి వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ మాడా ఆశాజ్యోతి కలిసి చిరు వ్యాపార సంస్థల అధినేత ఆర్యన్ సన్నిధి ఉదయ్ ప్రవీణ్ సత్కరించుకున్నారు.





వాసవి జాగృతి ఫౌండర్స్ క్లబ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమురి అమర్నాధ్  గారి సహకారంతో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా ప్రెసిడెంట్ ఆర్యన్ వనమా కనకరత్నం మరియు సభ్యులు కలిసి తోటి వ్యాపారస్థులును సత్కరించుకున్నారు.





ఆర్యన్ తొండెపు వెంకట హనుమంతరావు గారు. (Hrt బిల్డర్ అధినేత మరియు మెడికల్ మరియు వస్త్ర వ్యాపారం రంగం )ఆర్యన్ శనగపల్లి కోటేశ్వరరావు గారు (రత్న జ్యువలరీ అధినేత) వనమా విశ్వేశ్వరరావు గారు (రూప్ సింగర్ ఫాన్సీ అధినేత మహానటి సావిత్రి గారికే గాజులు వేసిన వ్యక్తి) ఉరిమి వెంకట రాజగోపాల్ (ధాత్రి ఎలక్ట్రానిక్స్ అధినేత) చెవూరి శ్రీనివాస్ గారు (VR జ్యువలర్స్ అధినేత) శీద్రాల గోపాల కృష్ణ మూర్తి (హార్డ్వేర్ వ్యాపారం రంగం) చక్కా ప్రసాద్ (హోల్ సేల్ బియ్యం వ్యాపారం ) అత్తులూరి రాజేష్ (ఆంజనేయ బ్యాగ్ వర్క్స్ అధినేత) అన్నం రత్న ప్రసాద్ గారు (కిరాణా &జనరల్ మెర్చంట్స్ అధినేత) కుమార్ గారు (వెంకట దుర్గ జ్యూట్ మెర్చంట్ అధినేత ) పెరకం శివరాజు గారు (గణేష్ మెడికల్ అధినేత) సత్కరించుకున్నారు.









వాసవి జాగృతి క్లబ్ వారాహి దర్శి వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ ఒగ్గు లక్ష్మీ సుచరిత మరియు సభ్యులు కలిసి 14 సంవత్సరంలుగా వ్యాపార సేవలు అందిస్తున్న ఆర్యన్ మునగా అరుణ్ కుమార్,ఆర్యన్ కొల్లా గురువర్ధనరావు, ఆర్యన్ దేవతి రాజేష్ మరియు ఆర్యన్ కోట రామకోటేశ్వర రావు సత్కరించుకున్నారు.





వాసవి జాగృతి క్లబ్ పొట్టి శ్రీరాములు వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తాళ్లూరి జనార్ధన్ మరియు సభ్యులు కలిసి ఆర్యన్ శివపురం శివ,ఆర్యన్ కాల్వ సుబ్బారాయుడు,చంద్రమోహన్, ఆర్యన్ కిరణ్ కుమార్, ఆర్యన్ పరుచూరి శ్రీరాములు సన్మానం చేశారు.





వాసవి జాగృతి క్లబ్ ఉప్పుగుండూరు వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా ఐసిసి ఆఫీసర్ ఆర్యన్ అమర వెంకట సుబ్బారావు, క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ చంద్ర శేఖర్ గుప్తా మరియు సభ్యులు కలిసి చిరు వ్యాపార సంస్థల వారిని సత్కరించారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్





వాసవి జాగృతి క్లబ్ నంద్యాల నవనంది వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమల్ల శ్యాంసుందర్ గుప్త జిల్లా నాయుకులు క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కూరాకు శ్రీనివాస దత్తాత్రేయ మరియు సభ్యులు కలిసి ఆర్యవైశ్య సంఘం ప్రధాన కార్యదర్శి బైసాని రామశేషు మరియు 5 రకాల చిరు వ్యాపారస్థులను సత్కరించుకున్నారు.





వాసవి జాగృతి క్లబ్ పాముర్రు వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా ఐసిసి ఆఫీసర్ ఆర్యన్ కోట సురేషబాబు, క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ గొస్తు రామరావు మరియు సభ్యులు కలిసి చిరు వ్యాపార సంస్థల వారిని సత్కరించారు.





వాసవి జాగృతి ఇంటర్నేషనల్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఆర్యన్ క్రౌన్ స్టార్ VJF కొల్లూరు కామరాజు, ఫాన్సీ స్టోర్ అధినేత బండారు మురళి, సూపర్ బజార్ అధినేత రవికుమార్, ఎలెక్ట్రికల్ షాప్ అధినేత ముమ్మడివరాపు ప్రతాప్ మరియు పాలూరి వర్ధన్ బాబు వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా చిరు వ్యాపార సంస్థల వారిని సత్కరించారు.






వాసవి జాగృతి క్లబ్ VJF భీమవరం వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోల్డెన్ స్టార్ VJF నాగసూరి మురళిమోహన్ రావుక్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ పరిపాటి శ్రీను మరియు సభ్యులు కలిసి చిరు వ్యాపార సంస్థల వారిని సత్కరించారు.








వాసవి జాగృతి క్లబ్ లోటస్ ఆర్యన్స్ వారి ఆధ్వర్యంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ చిట్టిరాల వెంకటేశ్వర్లు మరియు సభ్యులు కలిసి చిరు వ్యాపార సంస్థల వారిని సత్కరించారు.



## విశాక జిల్లా లో తొలి V³ బిజినెస్ మీట్
## మరియు వ్యాపారస్తుల దినోత్సవం వేడుకలు










వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లోని డిస్ట్రిక్ట్ V004J చార్టర్ గవర్నర్ ఆర్యన్ బాదం నాగ వెంకట కమలశ్రీ గారి జిల్లా నాయుకులు ఐసిసి ఆఫీసర్ ఆర్యన్ అడ్డగళ్ళ సునీత, ఆర్యన్ అడ్డగళ్ళ VV గుప్తా ఇంటర్నేషనల్ కమ్యూనికేషన్ ఆఫీసర్ ఆర్యన్ క్రౌన్ స్టార్ VJF కొల్లూరు కామరాజు మరియు సభ్యులు ఆధ్వర్యంలో తొలి వాసవి వ్యాపారి వికాస్(V³) బిజినెస్ మీట్ హొటల్ కూల్ రివర్ విశాకపట్నం నందు జరిగినది (14/07/2025), ఈ కార్యక్రమంలో వ్యాపారస్తుల దినోత్సవం సందర్భంగా హాజరుఅయిన తోటి వ్యాపారస్థులని సత్కరించుకున్నారు.






## వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు రూపొందించి నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు



గుప్పెడు బియ్యం



పల్లెకు పోదాం ఛలో ఛలో



విందు వినోదం



స్వచ్ఛభారత్




సహకారి (వడ్డీ లేని రుణాలు)




సామూహిక కళ్యాణమస్తు



వాసవి వ్యాపార వికాస్




ట్రైనింగ్స్ & కౌన్సెలింగ్



















జాగృతి జవాన్

# గుప్పెడు బియ్యం



వాసవి జాగృతి ఇంటర్నేషనల్ వారు అత్యంత ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న మరియొక ప్రోగ్రాం *గుప్పెడు బియ్యం* పథకం. ఈ పథకం ద్వారా సమాజంలో ఉన్న పేదవారికి ఆహారాన్ని అందించాలని సదుద్దేశంతో మన ముందుకు తీసుకువచ్చిన ఒక మంచి పథకం.

క్లబ్ లో ఉన్నటువంటి సభ్యులందరూ ఆహారాన్ని తయారు చేసుకునే ప్రక్రియలో భాగంగా అన్నం వండుకోవడానికి బియ్యాన్ని పక్కన పెట్టుకుంటారు. అలా పక్కన పెట్టిన బియ్యం లోంచి మీకు తోచినంత ఒక *గుప్పెడు (పిడికెడు) బియ్యాన్ని* ఒక క్లాత్ బ్యాగ్ లో పోసి పక్కన పెట్టుకుని, ఇలా ప్రతిరోజు ఆ బ్యాగులో పోసిన బియ్యాన్ని ప్రెసిడెంట్ గారు సూచించిన నెలలో ఒక రోజు ఆ బియ్యాన్ని ఒక వృద్ధాశ్రమానికి గాని, అనాధాశ్రమానికి గాని, ఒక స్కూలుకు కానీ, హాస్టల్ కి గాని, ఒక గుడికి గాని అందరి మెంబర్స్ దగ్గర నుండి కలెక్ట్ చేసి ఒకేసారి అందించడం జరుగుతుంది.

ఇలా నెల రోజులు కలెక్ట్ చేసిన బియ్యాన్ని అలా ఇవ్వడం ద్వారా ఆ వృద్ధాశ్రమం, అనాధాశ్రమాల్లో జరిగే అన్నదాన కార్యక్రమంలో క్లబ్బులో ఉన్నటువంటి సభ్యులందరూ పాల్గొన్నట్టుగా జరుగుతుంది. అన్ని దానాల్లోకెల్లా అన్నదానం మిన్న అన్న పెద్దవారి సూచనలను పాటిస్తూ మనకు ఆత్మ సంతృప్తి కలిగే ఈ మహత్తర కార్యక్రమానికి క్లబ్లో ఉన్నటువంటి ప్రతి సభ్యుడు క్లబ్ అధ్యక్షునికి సహకరించి ఈ *గుప్పెడు బియ్యం* కార్యక్రమంలో పాలుపంచుకోవాలని మనస్పూర్తిగా ఆహ్వానిస్తున్నాము.

## అమావాస్య సందర్భంగా వివిధ క్లబ్బుల యొక్క సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యంలో 25/07/2025 గుప్పెడు బియ్యం కార్యక్రమం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మీ దుర్గా మరియు సభ్యులు కలిసి పోరంకి లో ఉన్న కొత్త శివాలయంలో పంతులు గారికి 20 కిలోల బియ్యం మూట అందచేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 25/07/2025 క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా 204 వ రోజు సేవలో భాగంగా పెద్దపులిపాక శ్రీ విజయ రాజరాజేశ్వరి ఆలయంలో గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో 26 కేజీల బియ్యం అన్నదాన నిమిత్తం గుడి నిర్వాహకులు సుజాత గారికి అందజేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 25/07/2025 క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ చెక్క రత్నకుమారి మరియు సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా 204 వ రోజు సేవలో భాగంగా పెద్దపులిపాక శ్రీ విజయ రాజరాజేశ్వరి ఆలయంలో గుప్పెడు బియ్యం సేవా కార్యక్రమంలో 26 కేజీల బియ్యం అన్నదాన నిమిత్తం గుడి నిర్వాహకులు సుజాత గారికి అందజేశారు.



వాసవి జాగృతి క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో 25/07/2025 క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ సేగు వెంకటప్రసాద్ మరియు సభ్యులు కలిసివాసవి కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో కదంబం ప్రసాదం పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో ఆర్యన్ కంతేటి హరినాథ్ బాబు, డిస్ట్రిక్ట్ కోఆర్డినేటర్ గాదె మోహన్ బాబు పాల్గొన్నారు.

వాసవి జాగృతి క్లబ్ బేతంచర్ల వారి ఆధ్వర్యంలో 25/07/2025 క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ బి.రాజేంద్రకుమార్ మరియు క్లబ్ సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా ఒక బ్రాహ్మణునికి 25 కేజీల బియ్యం బస్తా ఇచ్చారు.









వాసవి జాగృతి క్లబ్ నవనంది వారి ఆధ్వర్యంలో 25/07/2025 చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్తా ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షుడు ఆర్యన్ కూరాకు శ్రీనివాస దత్తాత్రేయ మరియు సభ్యులు కలిసి అమావాస్య సందర్భంగా శ్రీ ప్రధమ నందీశ్వర స్వామి దేవస్థానం నందు అన్న ప్రసాద వితరణ కార్యక్రమం చేశారు.








వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో 28/07/2025 క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి వారి అత్తగారి స్మృతిలో 26 కేజీల బియ్యం బస్తా 1 టౌన్ అప్పన వెంకట కృష్ణయ్య గారి ధర్మ సత్రంలో అందజేశారు, మరియు 50 మందికి భోజనం ప్యాకెట్లను ఇచ్చారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో 31/07/2025 ఈ కార్యక్రమానికి దాతగా వ్యవహరించిన ఆర్యన్ సుధా, క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ రాధ గుప్తా మరియు సభ్యులు కలిసి ఆటో నగర్ లో ప్లాస్టిక్ సీసాలు, కవర్లు వివిధ వ్యర్థ వస్తువులను సేకరించే స్వచ్ఛ సేవామణులకు చీరలు పంపిణీ చేశారు.

**జీవితంలో ఒక్కసారి అయినా ఒక గొప్ప లక్ష్యాన్ని పెట్టుకోండి. ఆ లక్ష్యాన్ని సాధించడానికి మీ మొత్తం జీవితాన్ని అంకితం చేయండి.**

**By**

**స్వామి వివేకానంద**

## ఒక నీతి కథ

ఒక ఆశ్రమంలో ఒక సాధువు ఉన్నాడు. ఆయనకు చాలామంది శిష్యులున్నారు. ఒకరోజు ఆయన తన శిష్యులతో "అన్ని ప్రాణుల్లోనూ దేవుడున్నాడు. కనుక మీరు అందరికీ నమస్కరించండి" అని ఉపదేశించాడు.ఒకరోజు ఒక శిష్యుడు హోమానికి అవసరమైన కట్టెలు తీసుకురావడానికి అడవిలోకి వెళ్ళాడు. అప్పుడు హఠాత్తుగా "పారిపోండి, పారి పోండి! మదపుటేనుగు వస్తోంది!" అని పెద్దగా ఒక కేక వినిపించింది. ఆ కేక వినడంతోనే అక్కడున్న వారందరూ పారిపోయారు.అయితే ఆ శిష్యుడు మాత్రం అక్కడి నుంచి కనీసం జరగనైనా జరగలేదు. "నేనెందుకు పరుగెత్తాలి? నేనూ దేవుణ్ణి. ఆ ఏనుగూ దేవుడే" అని అనుకుంటూ ఒక్క అడుగైనా అటూ ఇటూ వేయకుండా అక్కడే నిలబడ్డాడు. ఏనుగుకి నమస్కరించి భగవంతుడిని కీర్తించసాగాడు.

అతడిని చూసి ఏనుగుపైనున్న మావటివాడు "పారిపో! పారిపో!" అని అరిచాడు. అప్పటికీ ఆ శిష్యుడు పారిపోలేదు. ఆ శిష్యుడిని ఏనుగు సమీపించి తన తొండంతో అతడిని చుట్టి ఓ పక్కగా విసిరేసింది. అతడికి బలమైన గాయాలు తగిలి సొమ్మసిల్లి పడిపోయాడు. ఆశ్రమవాసులు జరిగినదంతా తెలుసుకొని, అతడిని ఆశ్రమానికి తీసుకువచ్చారు. శిష్యుడు క్రమంగా స్పృహలోకి వచ్చాడు. తక్కిన శిష్యులలో ఒకడు అతడిని చూసి "ఏనుగు వస్తున్న సంగతి నీకు తెలును కదా? నువ్వెందుకు అక్కడి నుంచి పారిపోలేదు?" అని అడిగాడు, అందుకు ఆ శిష్యుడు ఇలా జవాబిచ్చాడు.

"ప్రపంచంలోని జీవరాశులన్నీ భగవంతుని రూపాలే. మానవుడు, జంతువు, తదితర జీవ రాశులన్నింటిలోనూ ఆయనే ఉన్నాడని మన గురువుగారు చెప్పారు కదా! కనుకనే ఏనుగును చూసినప్పుడు నేను ఏనుగు రూపంలో భగవంతుడు వస్తున్నాడు అని భావించాను. అందుకే అక్కడి నుంచి పారిపోలేదు" అన్నాడు. శిష్యుడి జవాబు విన్న గురువుగారు "నాయనా అదంతా సరే! నువ్వూ దేవుడివే, ఆ ఏనుగూ దేవుడే! అయితే ఆ ఏనుగుపైనున్న మావటి వాడు నిన్ను హెచ్చరించినప్పుడు అతని మాటపై నీకెందుకు నమ్మకం కుదరలేదు? నువ్వు ఆ మావటివాడిలో ఉన్న భగవంతుడి మాటలను గౌరవించాల్సింది. ఆ హెచ్చరికలు పట్టించు కోవాల్సింది కదా!" అన్నారు.

**ఈ కథలోని నీతి ఒకటే, పాపాత్ముల్లోనూ పుణ్యాత్ముల్లోనూ; అలాగే మంచివారిలోనూ, చెడ్డవారిలోనూ... అందరిలోనూ దేవుడున్నాడు. ఎదుటివారి మంచి, చెడులను గమనించి వారితోనే స్నేహం చేయాలి.**



## అమ్మకి వందనం









వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి అప్పుడే జన్మించిన బిడ్డకు బేబీ కిట్, మరియు డ్రస్సు అందించారు.







వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి గిద్దలూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు ముండ్లపాడు గ్రామానికి చెందిన లక్ష్మీ శ్వేతకి, అగ్రహారం గ్రామానికి చెందిన k కీర్తన,పాలకవీడు గ్రామానికి చెందిన మేరికి త్రిపురాపురం గ్రామానికి చెందిన రమాదేవికి అప్పుడే జన్మించిన బిడ్డలకు బేబీ కిట్, మరియు డ్రస్సు అందించారు.






వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి గిద్దలూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు ముండ్లపాడు గ్రామానికి చెందిన K సుజాత కు మరియు పెద కందుకూరు గ్రామానికి చెందిన B.కళ్యాణికి అప్పుడే జన్మించిన బిడ్డలకు బేబీ కిట్, మరియు డ్రస్సు అందించారు.

## మిత్రమండలి గిద్దలూరు వారి సేవా కార్యక్రమాలు

  

వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి 01/07/2025 అనాధాశ్రమంలో 15 మందికి బ్యాగ్స్ నోట్ బుక్స్ స్టిక్కర్స్ మరియు పర్సులలో పంపిణీ చేశారు, అలాగే విద్యార్థినిలకు కమ్మలు పంపిణీ చేశారు.

  

  

వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో 03/07/2025 కొమరోలులో ఈ కార్యక్రమానికి మండల విద్యాశాఖ అధికారి కావడి వెంకటేశ్వర్లు పాల్గొని, MPPS పాఠశాలలో నోట్ బుక్స్, పలకలు, పెన్స్, పెన్సిల్స్, టేబుల్ బుక్స్ 40 మంది విద్యార్థులకు క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ, దాత గర్రె పుల్లయ్య RTD LEL HM మరియు సభ్యులు కలిసి అందించారు.

  







వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి వాసవి జాగృతి ఇంటర్నేషనల్ అడ్మినిస్ట్రేటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్ బాదం వెంకటేశ్వర్లు విహారయాత్ర మరియు ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కాశీ వెళ్లి వచ్చిన సందర్భంగా వారిని, వారి భార్యని సన్మానించారు.



వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో 05/07/2025 గిద్దలూరు పట్టణంలో బదిలీపై నూతనంగా నియమితులైన అగ్రికల్చర్ టెక్నికల్ ఆఫీసర్ జక్కం మెర్సీని క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి సన్మానించారు, ఈ కార్యక్రమానికి ఐసిసి ఆఫీసర్ బాదం వెంకటేశ్వర్లు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.








వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి ఆషాడమాస గోరింటాకు సంబరాలు సందర్భంగా పాఠశాల విద్యార్థినీల కు మెహందీ కోన్స్ పంపిణీ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో శాకంబరి మహోత్సవముల సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి వాసవిమాతను దర్శనము చేసుకున్నారు.





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో తొలి ఏకాదశి సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి గిద్దలూరు లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు ప్రసాదాలు పంపిణీ చేశారు.






వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో దాతగా ముప్పూరి కాశీశ్వర్ రావు గారు మనవడు ముప్పూరి చంద్ర హన్సల్ పుట్టినరోజు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి అన్న క్యాంటీన్ నందు 50 భోజన టోకెన్ అందించారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో ఆర్యన్ గర్రె వెంకట సుబ్బారావు దాతగా, క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి అన్న క్యాంటీన్ నుండి 50 మందికి ఉచిత భోజన టోకెన్స్ అందించారు.





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో మనీ తోనే కాదు మనసుతో కూడా సేవలు చేయవచ్చు అని నిరూపించిన క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి 60 సంవత్సరాలు పైబడిన వృద్ధులకు వారి ఇంటి వద్దకే వెళ్లి రేషన్ అందజేశారు.








వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో జూలై 17 అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా ఈ కార్యక్రమంలో మిత్రమండలి సెక్రటరీ ఆర్యన్ కోటా కృష్ణయ్య పాల్గొని క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి శివపురం నాగేంద్రబాబును మరియు తురగా అంజనీ కుమార్ గారిని శాలువాతో సన్మానించారు.





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలిగిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి ఏరకళ కాలనీలో 20 మందికి తోటకూర కట్టలు పంపిణి చేశారు.





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో 07/07/2025 ఆర్యన్ గర్రె వెంకట సుబ్బారావు దాతగా, క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి అన్న క్యాంటీన్ నుండి 50 మందికి ఉచిత భోజన టోకెన్స్ అందించారు.





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో 12/07/2025 ఆర్యన్ గర్రె వెంకట సుబ్బారావు దాతగా, క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి అన్న క్యాంటీన్ నుండి 50 మందికి ఉచిత భోజన టోకెన్స్ అందించారు.



వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి త్రివర్ణ పతకాన్ని జాతీయ జెండాగా ఆమోదించిన రోజు సందర్భంగా 50 మంది విద్యార్థులకు జెండాలు, టేబుల్ బుక్స్ అందించారు.








వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు క్లబ్ సభ్యులు ఆధ్వర్యంలో చంద్రశేఖర్ ఆజాద్ జయంతి మరియు లోకమాన్య బాలగంగాధర్ తిలక్ జయంతి కార్యక్రమాలు నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో ఐసిసి ఆఫీసర్ ఆర్యన్ బాదం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.







వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు క్లబ్ సభ్యులు కలిసి షిరిడి సాయిబాబా దేవస్థానంలో అన్నదాన కార్యక్రమంలో పాల్గొని అన్నదానం చేశారు.



వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు క్లబ్ సభ్యులు కలిసి అమ్మకు వందనం సేవలో భాగంగా గిద్దలూరు గవర్నమెంట్ హాస్పటల్ నందు అంబవరం గ్రామానికి చెందిన D.రజియా అప్పుడే జన్మించిన బిడ్డకు  బేబీ కిట్టు మరియు బేబీ డ్రెస్ అందించారు.

# వాసవి జాగృతి ఇంటర్నేషనల్





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు క్లబ్ సభ్యులు కలిసి ZP హైస్కూల్ నందు ఎగ్జామ్ పాడ్స్ అందించారు ఈ కార్యక్రమానికి శివపురం కిరణ్ కుమార్ గారు దాతగా సహకరించారు.



వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు క్లబ్ సభ్యులు కలిసి గిద్దలూరు గవర్నమెంట్ హాస్పిటల్ నందు యడంకల్లు గ్రామానికి చెందిన C.ప్రసన్న అప్పుడే జన్మించిన బిడ్డకు బేబీ కిట్టు, స్పాంజ్ పరుపు మరియు బేబీ డ్రెస్ అందించారు.





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు క్లబ్ సభ్యులు గిద్దలూరు పరిధిలో ఉంటున్న ప్రజలకి పదార్థాలు నిల్వ చేసుకునే ప్లాస్టిక్ బాక్సులు ఇచ్చారు.

## నూనె మరకలా..?

- **బట్టలపై నూనె మరకల తొలగించడానికి చిట్కాలు**
  - ఒక్కోసారి దుస్తుల మీద నూనె మరకలు ఎంత ప్రయత్నించినా వదలవు. ఈ చిట్కాలతో వాటిని వదిలించుకోవచ్చు.
  - నూనె మరక మీద కొద్దిగా బేకింగ్ సోడా చల్లాలి. పది నిమిషాలు అలాగే ఉంచాలి. తరువాత పాత టూత్ బ్రష్తో రుద్దితే నూనె మరక మాయమవుతుంది. గంజి పొడి వేసి రుద్దినా ఫలితం కనిపిస్తుంది.
  - చిన్న గిన్నెలో నాలుగు చుక్కల వెనిగర్ వేసి రెండు చుక్కల నీళ్లు చిలకరించి బాగా కలపాలి. ఈ మిశ్రమాన్ని చూపుడు వేలితో తీసుకుని మరక మీద రుద్దాలి. 5 నిమిషాల తరవాత మంచినీళ్లతో కడిగేస్తే నూనె మరక తొలగిపోతుంది.
  - మరక పడిన దుస్తులను చల్లని నీళ్లలో ముంచి తీయాలి. తరవాత మరక మీద కలబంద గుజ్జు వేసి రుద్దితే ఫలితం ఉంటుంది.
  - నూనె మరక మీద రెండు చుక్కల నిమ్మ రసం వేసి పది నిమి పాలు అలాగే ఉంచాలి. తరవాత దుస్తులను మామూలుగా ఉతికి ఆరేస్తే సరిపోతుంది.





# వాసవి జాగృతి ఇంటర్నేషనల్

## అమ్మ ప్రేమ ఆదరణ వృద్ధుల ఆశ్రమంలో క్లబ్ ల సేవా కార్యక్రమాలు





వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యంలో అమ్మ ప్రేమ ఆదరణ కార్యక్రమం సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా V001J జిల్లా జోన్ చైర్ పర్సన్ ఆర్యన్ తేలప్రోలు లక్ష్మి, క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మీ దుర్గా మరియు సభ్యులు కలిసి వృద్ధుల ఆశ్రమంలో ఉన్న వృద్ధులందరికీ టిఫిన్ పెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యంలో అమ్మ ప్రేమ ఆదరణ కార్యక్రమం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ చెక్క రత్నకుమారి మరియు సభ్యులు కలిసి వృద్ధాశ్రమంలో జోన్ చైర్మన్ పర్సన్ తేలప్రోలు వెంకట లక్ష్మి గారు మరియు వీరయ్య గుప్తా గారి అమ్మగారి ఆర్థికం సందర్భంగా ఫలహారాలు అందించారు, అలాగే ఆశ్రమానికి గాంధీ గారి ఫోటో మరియు పొట్టి శ్రీరాములు గారి ఫోటో అందచేశారు.





## Star (Special Training For Aryans)

వాసవి జాగృతి ఇంటర్నేషనల్ లో మొట్టమొదటిసారిగా స్టార్ ట్రైనింగ్ ప్రోగ్రాం అంగరంగ వైభవంగా డిస్ట్రిక్ట్ వి001j విజయవాడలోని లీలా గ్రాండ్ లో ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమం జూలై 12, 13 వ తారీకు రెండు రోజులపాటు నిర్విరామంగా జులై 12 ఉదయం 10 గంటలకు మొదలుకొని రాత్రి ఒంటిగంట వరకు మరియు 13వ తారీకు ఉదయం 5 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ అధ్యక్షులు పైలెట్ ఫ్యాకల్టీ గా ఆర్యన్ వాసవి జాగృతి స్టార్ VJF డాక్టర్ తిరివీధి వేణుగోపాల్ ఇంటర్నేషనల్ ఎగ్జిక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోల్డెన్ స్టార్ VJF నాగసూరి మురళీమోహన్రావు, ఇంటర్నేషనల్ సెక్రటరీ ఆర్యన్ VJF స్టార్ నాదెళ్ల శ్రీనివాస్, ఇంటర్నేషనల్ కోశాధికారి  ఆర్యన్ 4 స్టార్ VJF డాక్టర్ సుంకు చంద్రశేఖర్ గుప్తా,  ట్రైనింగ్ చైర్మన్ ఆర్యన్ తుమ్మల వెంకట సాయి నాగభూషణం, డిస్ట్రిక్ట్ V001J చార్టర్ గవర్నర్ ఆర్యన్ ఆలమూరు అమర్నాథ్, డిస్ట్రిక్ట్ V003J చార్టర్ గవర్నర్ శ్రీనాథ్ వెంకట మాధవ మరియు వాసవి జాగృతి ఇంటర్నేషనల్  కోచెస్ ఆర్యన్ పొట్ట స్వప్న, ఆర్యన్ రంగా రత్న శ్రీ ఆర్యన్ నారాయణం తులసి మరియు ఆర్యన్ గ్రంధి గంగాధర ప్రవీణ్  పాల్గొన్నారు.








రెండు రోజులపాటు జరిగిన ఈ కార్యక్రమంలో 9 జిల్లాల నుండి  62 మంది సభ్యులు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉన్నతమైన వ్యక్తిత్వం కుటుంబం పట్ల సమాజం పట్ల బాధ్యత మానవ సంబంధాలలో బంధం అనుబంధం వ్యాపార అభివృద్ధికి టెక్నాలజీ భార్యాభర్తల అన్యోన్యత తల్లిదండ్రుల ప్రాముఖ్యత భయాన్ని అధిగమించి కళాత్మకంగా మాట్లాడటం ఆర్యవైశ్యుల ప్రాముఖ్యత వాసవి అమ్మవారి చరిత్ర మరియు పిల్లల్ని ఏ విధంగా పెంచుకోవాలి అనే అంశాలపై శిక్షణా కార్యక్రమాలు జరిగినవి












VASAVI JAGRUTI INTERNATIONAL

















రెండవ రోజు కార్యక్రమాల అనంతరం హైయెస్ట్ రిజిస్ట్రేషన్ చేసిన ఆర్యన్ మలిపెద్ది నాగరాజు కర్నూలు జిల్లా క్యాబినెట్ సెక్రటరీ కి, బెస్ట్ పెర్ఫార్మన్స్ ఆర్యన్ శ్రీనివాస్ మరియు ఆర్యన్ గరుడ కృష్ణ వీరి ముగ్గురిని మోమెంటోస్ అందించి సత్కరించారు తదుపరి ట్రైనింగ్ కమిటీ చైర్మన్ ఆర్యన్ తుమ్మల సాయి నాగభూషణం గారి చేతుల మీదగా సభ్యులందరికీ సర్టిఫికెట్స్ అందజేశారు.










వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరపున జులై 14 వ తారీఖున పల్నాడు జిల్లా కారంపూడి గ్రామంలో మన ఆర్యవైశ్య విద్యార్థి ధూళిపాల ఉమామహేశ్వరరావు తండ్రి నాగేశ్వరరావు గారు వృత్తిరీత్యా చిన్న కిల్లీ షాప్ నడుపుకుంటున్నారు ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నా సరే ఉమామహేశ్వరరావు చక్కటి విద్యనభ్యసిస్తున్నాడు వారి ఆర్థిక ఇబ్బందుల తెలుసుకొని వాసవి జాగృతి ఇంటర్నేషనల్ తరఫున వారికి 16,500/- రూ|| స్కాలర్షిప్ అందజేయబడినది.

## జిల్లా V001J లో మూడు నూతన క్లబ్ ల ప్రమాణ స్వీకారాలు





వాసవి జాగృతి క్లబ్ విజయవాడ వారి ఆధ్వర్యంలో నూతన క్లబ్ ల ప్రమాణ స్వీకారాల సందర్భంగా ఈ కార్యక్రమం కు ముఖ్య అతిధిగా ఇంటర్నేషనల్ అధ్యక్షులు ఆర్యన్ వాసవి జాగృతి * VJF డా.తిరువీధి వేణుగోపాల్, ఇంటర్నేషనల్ ఎక్సక్యూటివ్ వైస్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోల్డెన్ * VJF నాగసూరి మురళి, ఇంటర్నేషనల్ కార్యదర్శి ఆర్యన్ VJF * నాదెళ్ల శ్రీనివాస్, మరియు ఇంటర్నేషనల్ కోశాధికారి ఆర్యన్ 4* VJF డా.సుంకు చంద్రశేఖర్ గుప్తా గారు మరియు జిల్లా నాయకులు పాల్గొని, క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ పొట్టిమూర్తి దివ్య మానస మరియు సభ్యులు కలిసి నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారాలు చేయించారు.





వాసవి జాగృతి క్లబ్ లోటస్ ఆర్యన్స్ వారి ఆధ్వర్యంలో నూతన క్లబ్ ల ప్రమాణ స్వీకారాల సందర్భంగా ఈ కార్యక్రమం కు ముఖ్య ప్రముఖులు కలిసి క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ చితిరాల వెంకటేశ్వర్లు మరియు సభ్యులు కలిసి నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారాలు చేయించారు.





వాసవి జాగృతి క్లబ్ విజయవాడ ఆర్యన్స్ వారి ఆధ్వర్యంలో నూతన క్లబ్ ల ప్రమాణ స్వీకారాల సందర్భంగా ఈ కార్యక్రమం కు ముఖ్య ప్రముఖులు కలిసి క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ దేసు మురళీమోహన్ సభ్యులు కలిసి నూతన సభ్యులచే ప్రమాణ స్వీకారాలు చేయించారు.

## తొలి ఏకాదశి వేడుకలు





వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యంలో 6 -7-2025 ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మీ దుర్గా మరియు సభ్యులు కలిసి శివాలయం మరియు వెంకటేశ్వర స్వామి ఆలయాలలో పేలాల పిండి పులిహోర ప్రసాదాలు గుడిలోకి వచ్చే భక్తులకి బాటసారులకు పంచారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 6 -7-2025 ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ లక్ష్మీ దుర్గ మరియు సభ్యులు కలిసి గుడివాడ సత్యనారాయణ పురంలో భక్తులకు అరటి పండ్లు పంపిణీ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ లక్ష్మి వారి ఆధ్వర్యంలో 6 -7-2025 ఆదివారం తొలి ఏకాదశి సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ టంగుటూరి వెంకట నాగలక్ష్మి మరియు సభ్యులు కలిసి బిస్కెట్లు పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్య లక్ష్మి వారి ఆధ్వర్యంలో తొలి ఏకాదశి సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోనుగుంట్ల మీనాక్షి మరియు సభ్యులు కలిసి పేలాల పిండి, బిస్కెట్ ప్యాకెట్స్ పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్య లక్ష్మి వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోనుగుంట్ల మీనాక్షి మరియు సభ్యులు కలిసి తిరుమల తిరుపతి దేవస్థానం అన్నదానానికి లారీ కూరగాయలు ఇచ్చారు.





వాసవి జాగృతి క్లబ్ ఫౌండర్ విజయవాడ వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ వనమా కనకరత్నం మరియు సభ్యులు కలిసి ఆర్యన్ సిల్వర్ * VJF అప్పన సాయిబాబు మరియు మధురవాణి గారి సహకారంతో లక్ష్మి అనే చేవిటి అమ్మాయికి చెవిటి మిషన్ ఇచ్చారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో సత్యనారాయణపురం శివాలయం లో పార్వతీ అమ్మవారికి క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి సారె కార్యక్రమం లో పాల్గొని అమ్మవారి ని దర్శించుకొని, ఈ కార్యక్రమంలో పసుపు కుంకుమ పాకెట్స్ మరియు 5 సారె సామాన్ల పాకెట్స్ అందచేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ వరలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కొలిపర్తి లక్ష్మీ దుర్గా మరియు సభ్యులు కలిసి ముత్తయిదువులందరికీ తాంబూలం ఇచ్చారు, దుర్గ గుడిలో పనిచేస్తున్న వారికి కూరగాయలు ఇచ్చారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి వారి ఆధ్వర్యంలో ఆషాడమాసం సందర్భంగా 22-7-25 మంగళవారం మన విజయవాడ ఇంద్రకీలాద్రిపై కొలువున్న కనకదుర్గమ్మ వారికి క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ చెక్క వెంకట రత్నకుమారి మరియు సభ్యులు కలిసి అమ్మవారికి పసుపు కుంకుమ సమర్పించారు.

## గురు పౌర్ణమి వేడుకలు



వాసవి క్లబ్ జాగృతి క్లబ్ గుడివాడ వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శేగు వెంకటప్రసాద్ మరియు సభ్యులు కలిసి 26 కేజీల బియ్యం బస్తా వితరణ సందర్భంగా శ్రీ జవ్వాజి గంగరాజు గారికి బియ్యం బస్తా అందచేశారు.








వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో గురుపౌర్ణమి సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి దేవస్థానానికి 10 కెజిల 500 గ్రాములు బియ్యం, మరియు సంజీవని ఎడ్యుకేషనల్ స్వచ్ఛంద సేవా సంస్థ వారికి 10 కెజిల 500 గ్రాములు బియ్యం అందించారు.



వాసవి జాగృతి క్లబ్ నవనంది ఆధ్వర్యంలో గుప్పెడ్ బియ్యం సందర్భంగా చార్టర్ గవర్నర్ ఆర్యన్ బింగుమళ్ల శ్యాంసుందర్ గుప్తా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ కూరాకు శ్రీనివాస దత్తాత్రేయ మరియు సభ్యులు కలిసి బియ్యం అందచేశారు. తెచ్చిన బియ్యం శ్రీ ప్రధమనందీశ్వర స్వామి దేవస్థానం చైర్మన్ గారైన శ్రీ చలం బాబు గారికి అందచేశారు.

## లాయర్స్ డే వేడుకలు





వాసవి జాగృతి క్లబ్ శ్రీ ధనలక్ష్మి వారి ఆధ్వర్యంలో జూలై 17 అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ చెక్క రత్నకుమారి మరియు సభ్యులు కలిసి లాయర్ గారికి సాలువాతో సన్మానం చేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ సౌభాగ్యలక్ష్మి పోరంకి విజయవాడ వారి ఆధ్వర్యంలో జూలై-17 -2022 అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ గోనుగుంట్ల మీనాక్షి మరియు సభ్యులు కలిసి లాయర్ గారికి సన్మానం చేశారు.



వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో జూలై-17 -2022 అంతర్జాతీయ న్యాయ దినోత్సవం సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి అశోక్ నగర్లో గల హైకోర్టు మరియు సుప్రీంకోర్టు న్యాయవాది శ్రీ దివ్వెల పి రామకృష్ణ గారి ని వాసవీ మాత పట్టు కండువాతో సత్కరించారు.

## రోజూ శంకుపువ్వు టీ తాగితే....

శంఖు పువ్వుల(అపరాజిత పూలు) ను దేవుడి పూజకు వాడుతుంటాం. అయితే ఈ పువ్వులతో చేసిన టీని రోజూ తాగడం వలన అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని నిపుణులు చెబుతున్నారు. వాటి గురించి తెలుసుకుందాం...

- శంఖు పువ్వులతో చేసిన టీ లో కెఫిన్ ఉండదు. వీటిలో ఉండే ఫ్లేవనాయిడ్లు శరీరం లోని చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి ఒత్తిడికి కారణమయ్యే కారిస్టాల్ హార్మోన్ ఉత్పత్తిని తగ్గిస్తాయి.
- ఈ టీ శరీరాన్ని నిర్విషికరణ చేయడంలో సహాయపడుతుంది.
- ఇందులోని యాంటీఅక్సిడెంట్లు జ్ఞాపక శక్తిని మెరుగుపరచడంతో ఉపకరిస్తాయి.... ఏకాగ్రతను పెంచుతాయి.
- ఈ టీలోని ఫ్లేవనాయిడ్లు, పాలిఫినాయిల్స్ మంట, వాపులను తగ్గిస్తాయి.
- ఈ టీ ఇన్సులిన్ ఉత్పత్తిని ప్రోత్సహించి చక్కెర స్థాయులను నియంత్రిస్తుంది.
- శంఖుపువ్వు టీలో యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి ప్రీరాడికల్స్ తో పోరాడతాయి. అలాగే వృద్ధాప్య ఛాయలను కలిగించే హానికర అణువులతో పోరాడే చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచుతాయి.

### ఎలా తయారు చేయాలి?:

స్టవ్ మీద గిన్నె పెట్టి రెండు కప్పులు నీరు పోసి మరిగించాలి తరువాత 5-7 శంఖుపువ్వులను నీటిలో వేసి 5 నిమిషాలు మరగనివ్వాలి. స్టవ్ ఆపేసి ఆ నీటిని వడకట్టి అందులో తేనె, నిమ్మరసం కలుపుకుని తాగాలి. ఈ టీతో ఆరోగ్య పొందాలంటే ఇందులో పంచదార వేయకూడదు.



## Waste To Best సేవలు





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 01/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి అక్కడ నివసిస్తున్న ప్రజలకి సేవలు చేశారు.



వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 02/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి ఒక వ్యక్తి కి లగేజ్ బ్యాగ్ ని అందజేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా మరియు సభ్యులు కలిసి వేస్టు బెస్ట్ లో భాగంగా పనివారికి రిక్షా కార్మికులకు మరియు సెక్యూరిటీ డ్రస్, టవల్,చొక్కాలు, పాంట్స్ మరియు లుంగీలు పంపిణీ చేశారు ఈ కార్యక్రమానికి ప్రసాద్ గుప్తా ఆర్యన్ నిహారిక దాతగా సహకరించారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 04/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి పారిశుద్ధ కార్మికులకి ప్యాంట్స్, షర్ట్స్, చీరలు మరియు లుంగీలు అందజేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో 05/07/2025 క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా వేస్టు బెస్ట్ లో భాగంగా ఇద్దరు వ్యక్తులకు బియ్యాన్ని అందజేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 06/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి బ్యాగులును పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 08/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి ప్లాస్టిక్ బాక్సులు మరియు చేతి సంచులు పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 09/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి ప్లాస్టిక్ బాక్సులు, చీరలు, బట్టలు పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 10/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి మహిళలకు చీరలు పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 12/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి ప్యాంట్స్, షర్ట్స్, చీరలు పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 14/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి ప్యాంట్స్, షర్ట్స్ పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 16/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి ప్యాంట్స, షర్ట్స్ పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్, శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో 17/07/2025 క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండేపు రాధా గుప్త మరియు సభ్యులు కలిసి సిద్ధార్థ ఆడిటోరియంలోని స్వచ్ఛ సేవ మహిళలకు చీరలు మరియు క్లబ్ సభ్యులకు ఆషాడమాస సందర్భంగా గోరింటాకు కోనును సభ్యులతో కలిసి పంపిణీ చేశారు.





వాసవి జాగృతి క్లబ్, శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో 18/07/2025 క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండేపు రాధా గుప్త మరియు సభ్యులు కలిసి ఇంటిపని చేసే వారికి ఆర్గానిక్ సబ్బు లు పంపిణీ చేశారు.





వాసవి జాగృతి క్లబ్, శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో 19/07/2025 క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండేపు రాధా గుప్త మరియు సభ్యులు కలిసి ఎండ తీవ్రత కు ఉపశమనం గా యాచకులకు భక్తులకు చెరుకు రసం అందించారు, మరియు భవన్ కార్మికునికి మరియు పూలవ్యాపారికి పాంట్లు షర్ట్లు పంపిణీ చేశారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 20/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి ప్యాంట్స్, షర్ట్స్ పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో 21/07/2025 క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ గిద్దలూరు పరిధిలో ఉంటున్న వృద్ధులకు లుంగీలు, షర్ట్స్ పంచిపెట్టారు.







వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 22/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి ప్యాంట్స్, షర్ట్స్ పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 23/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి చిన్నారులకు, మహిళలకు చీరలు పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 26/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి చిన్నారులకు, పెద్దలకు టిఫిన్స్ పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గ విజయవాడ వారి ఆధ్వర్యంలో 27/07/2025 Waste To Best సేవలు సందర్భంగా క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ తొండెపు రాధా గుప్తా మరియు సభ్యులు కలిసి పనివారికి చీరలు, సోఫాలు, మరియు స్పాంజ్ షీట్లు పంచిపెట్టారు.





వాసవి జాగృతి క్లబ్ శ్రీ దుర్గా విజయవాడ వారి ఆధ్వర్యంలో శ్రీ కీ. శే.కొణిజేటి రోశయ్య గారి 92 జయంతి సందర్భంగా క్లబ్ అధ్యక్షులు ఆర్యన్ తొండెపు రాధాగుప్తా మరియు సభ్యులు కలిసి చిన్న పిల్లలుకు బిస్కెట్స్ , చాక్లెట్స్ మరియు పెన్స్ అందించారు.







వాసవి జాగృతి క్లబ్ మిత్రమండలి గిద్దలూరు వారి ఆధ్వర్యంలో క్లబ్ ప్రెసిడెంట్ ఆర్యన్ శివపురం హరికృష్ణ మరియు సభ్యులు కలిసి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, 16 సార్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రానికి బడ్జెట్ ప్రవేశపెట్టినటువంటి ఘనత రోశయ్య గారికి దక్కుతుందని కొనియాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి ఐసీసీ ఆఫీసర్, సూరే చెంచయ్య, మిత్ర మండలి సభ్యులు గర్రె పుల్లయ్య, గర్రె వెంకట సుబ్బారావు, గర్రె వెంకటేశ్వర్లు హాజరైనారు.

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జీవిత చరిత్ర

ఓం : కళ్యాణ గుణ సంపన్నాం కరుణారస వాహినీం ।
గౌరీ కాత్యాయనీం వందే కన్యకా పరమేశ్వరీం ॥

భజే శ్రీ వాసవి దేవి బ్రహ్మ విష్ణు శివాత్మికం. పరాశక్తిం, జగర్ధాత్రియం కన్యకా పరమేశ్వరి నమస్తే వాసవి దేవి, నమస్తే విశ్వపావని, నమస్తే ప్రశంభత్యై, శ్రీ మాత్రే నమోనమ:

శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి పురాణ గాథ విన్నవారికి, చదివినవారికి సకల సౌభాగ్యాలు, ఆయురారోగ్యాలు, శాంతి సౌఖ్యాలు లభిస్తాయి. వైశ్యుల ఆరాధ్య దైవంగా వెలుగొందిన శ్రీ వాసవి అమ్మవారి యొక్క జీవిత చరిత్ర ఒక పురాణ గాధే కాదు కుల గౌరవాన్ని కాపాడటానికై అగ్ని ప్రవేశం చేసి, విశ్వరూపం చూపి, తనను మోహించిన రాజు తన శాపంతో తలపగిలి చనిపోయేటట్లు చేసిన మహిమా ప్రధాయిని.



భారతావనిలోని నైమిశారిణ్యంలో మునులు యాగాలు చేస్తుండగా ఒక రోజు తపోసంపన్నుడైన శౌనిక మహర్షి అక్కడకు విచ్చేసారు. శౌనిక మహర్షి రాకకు మునులు ఆనందపడి వారిని సగౌరవంగా పూజించి వారిని ఈ విధంగా అడిగారు " ఓ మునీశ్వరా తమ చక్కని వాక్కులతో అష్టాదశ పురాణాలు గురించి తెలుసుకుని పుణ్యులమైతిమి. ఇపుడు వైశ్య ధర్మాలను, వారి జన్మ వృత్తాంతాలను తెలుసుకోవాలనుకుంటున్నాము. కావున మాకు మీరు తెలియచేయమని " కోరారు. మునుల ప్రార్థనను మన్నించి శౌనిక మహర్షి ఇలా చెప్పసాగారు " ఓ బ్రహ్మ కుమారులారా, మీరు శివానుగ్రహంతో, స్నేహ సంపత్తితో భూలోకంలో చిరకాలం వర్ధిల్లండి " అని దీవించారు. బ్రహ్మదేవుని కోరికపై భూమిని చేరిన వైశ్య పుత్రులు నిరహంకారులై, నిశ్చల హృదయులై, శివ సాన్నిత్యం కోరి ప్రకృతిని తలుచుకొని శివుని ప్రసన్నం గావించుకున్నారు. ఆ వైశ్య పుత్రులు కోరినట్లుగానే శివుడు వారిని వెంట తీసుకుని కైలాసాన్ని ప్రవేశించారు. కైలాసవాసులై, నిష్టాగరిష్టులై శివ పూజలో వెలుగొందుతున్న సమయాన ఒక విచిత్ర సంఘటన జరిగింది. కైలాసంలో నివశిస్తున్న వైశ్య మునులలో శంభు శ్రేష్ఠి అనే వైశ్యరత్నానికి మణివలే వెలిగే ఒక పుత్రిక కలదు. అమె పేరు దేవకి. అందాల ఆ కన్యకా మణి గుణము, అందము, భక్తి అన్నింటిలో సాటిలేనిదిగా అందరికీ ఆదర్శంగా నిలిచింది. ఒకనాడు శివసేవకై దేవకి బయలు దేరగా మార్గమధ్యంలో చిత్రకంఠుడు అనే గంధర్వుడు అమె అందాన్ని చూచి, ఆ కన్యను పెండ్లాడతానని అమె తండ్రి శంభుశ్రేష్ఠిని కోరాడు. మధ్యంతరుడు ఎంతగొప్పవాడైననూ కన్యను ఇచ్చుట పాపము. గంధర్వుడవైన నీతో వైశ్య పుత్రికకు కళ్యాణమా! కోరతగదు నీ ఉద్ధేశ్యం మార్చుకోమని పలికాడు.

శంభుశ్రేష్ఠి మాటలు ఆ గంధర్వునకు ఆగ్రహం కలిగించాయి. అంతట యుక్తాయుక్తాలు మరిచి నా కోరిక మన్నించక విరహాగ్నిలో నన్ను మ్రగ్గునట్లుగా చేసిన మీరు భూలోక వాసులు అగుదురు గాక మరియు ఆ కన్యక మూలముగా మీరు అగ్నికి ఆహుతులై మసి అగుదురు గాక అంటూ వారిని శపించాడు. ఆ శాపం విన్న శంభుశ్రేష్ఠి కామాంధుడవై ఆలోచనారహితుడవై శపించిన నీవు భూలోకంలో జన్మించి మా కుల కన్యనుగాంచి, విరహాగ్నిని పొంది ఆమె శాపంతో తల పగిలి చనిపోదువుగాక అని చిత్రకంఠునుని శపించాడు.

అనంతరం కైలాసంలో పరమశివుడు పార్వతిని పెండ్లాడి వేడుకలు చేసుకుంటూ ఉండగా దేవతలు, సభకు విచ్చేసిన ప్రముఖులు అందరూ అమూల్యమైన కానుకలు తేగా, భూలోక వాసులు మాత్రం ఏమి తీసుకురాలేదు. దానికి కారణం తెలుపమని పరమేశ్వరుడు కుభేరుని ప్రశ్నించగా అపుడు కుభేరుడు పరమేశ్వరా తారకాసురుని ఉపద్రవం వలన భూలోక వాసులు కష్టాల్లో ఉన్నారు. ముఖ్యంగా వాణిజ్యం వృత్తిగా గల వైశ్యపుంగవులు తపస్సు చేసి మీ కృపచే కైలాసం చేరుకోవడం వలన భూలోకంలో వాణిజ్యాలు, పుణ్య కార్యాలు తగ్గి నిరుపేదలై ఉన్నారు అని చెప్పాడు. అపుడు దేవదేవుడు, పార్వతిదేవి ఆలోచించి వైశ్యపుంగవులు తిరిగి భూలోకంలో నివశించే ఏర్పాటు చేయమని కుభేరుని కోరారు. వెంటనే పరమశివుడు వైశ్య ప్రముఖులను పిలిపించి ఓ వైశ్య ప్రముఖులారా! భూలోకంలో అష్టైశ్వర్యాలు, దేశ సౌభాగ్యాలు శోభిల్లటానికి మీరు తిరిగి భూలోకానికి వెళ్ళవలసి ఉన్నదని చెప్పారు. అంత శివుని ఆనతి విన్న ఆ వైశ్య పుంగవులు పరమేశ్వరా మేము చేసిన పాపము ఏమిటి? నీ పాద సేవకై కైలాసాన్ని చేరిన మమ్మల్ని వెళ్ళిపోమ్మని ఆజ్ఞాపించుట ఏలా? మమ్మల్ని కరుణించండి అంటూ ప్రార్థించారు.

అపుడు ఆ పరమేశ్వరుడు మీరు పెనుగొండలో 714 గోత్రములు గల వైశ్యులుగా అష్టైశ్వర్యాలతో, భోగభాగ్యాలతో, సిరిసంపదలతో వెలుగొందునట్టుగా, మరో కైలాసమా అన్నట్టుగా పట్టణాన్ని ఏర్పరిచి అక్కడ నివశించి ధన్యులుకండి అని దీవించారు. అలా పెనుగొండలో వైశ్యులు 714 గోత్రాలతో ఆనందంగా ఉన్న సమయంలో పెండ్లికుల గోత్రంలో జన్మించిన సకల గుణ సంపన్నుడైనట్టి కుసుమశ్రేష్ఠి, ఆయన భార్య పతివ్రతా శిరోమణియగు కుసుమాంబ దంపతులు సంతానములేక చింతిస్తూ ఉన్నారు. ఒకరోజు ఆ దంపతులు వారి కుల గురువైన భాస్కరాచార్యులు వారిని వారి ఇంటికి ఆహ్వానించి సగౌరవంగా ఆదరించి, పూజించి వారికి సంతానం కలిగే మార్గం చూపమని ప్రార్థించారు. అంత భాస్కరాచార్యులు వారితో మీరు విచారించవలసిన పని



లేదు. సాక్షాత్తు ఆ జగదీశ్వరియే మీ ఇంట జన్మిస్తుంది కాని శ్రీమన్నారాయణుని పుత్రునిగా పొందడానికి దశరధ మహారాజు పుత్రకామేష్ఠి యాగం చేసారు. కావున మీరు కూడా అట్టి యాగం చేసిన మీ

కోరిక ఫలిస్తుంది అని చెప్పారు. భాస్కరాచార్యులు తెలిపినట్లుగా కుసుమశ్రేష్ఠి తన భార్య కుసుమాంబతో కలిసి ఒక సుముహూర్తాన పుత్రకామేష్ఠి యాగాన్ని చేసారు. వారి భక్తి శ్రద్ధలకు ముగ్ధుడై అగ్ని



దేవుడు ప్రత్యక్షమై వారికి సంతాన ప్రాప్తికై పాయసం ఇచ్చారు. పాయసం తీసుకున్న ఆ దంపతులకు క్రీస్తుపూర్వం 2617 సంవత్సరం వైశాఖ మాసం శుద్ధ దశమి శుక్రవారం పునర్వసు నక్షత్రాన వారికి ఒక పుత్రిక, ఒక పుత్రుడు జన్మించారు. సర్వాభరణ



భూషితయై, కోటి కాంతుల ప్రకాశంతో వెలుగొందు తున్న ఆ పుత్రికను చూసి వారు సాక్ష్యాత్తు జగదీశ్వరి తమ ఇంట జన్మించిందని అనేక పూజలు చేసారు. 11వ రోజున వారివురికి నామకరణం జరిపించారు. భాస్కరా చార్యులు వారు వారి జన్మ జాతక చక్రాన్ని, జన్మ నక్ష త్రాన్ని చూసి బాలునకు విరూపాక్ష శ్రేష్ఠి అని, బాలికకు వాసవాంబి అని పేరు పెట్టారు. దినదిన ప్రవర్ధమానమై వారు పెరుగుతున్నారు. వాసవి ముద్దుల గుమ్మగా, అంద చందాల యువరాణిగా, చూపులకు కనుల పర్వంగా ఎదిగింది.



కుసుమ శ్రేష్ఠి వాసవాంబికకు వివాహము చెయాలని తగిన వరునికై వెతుకుతున్న సమయంలో ఒకనాడు మహేంద్రవరం రాజధానిగా పాలిస్తున్న చంద్రవంశపు రాజైన విష్ణువర్ధనుడు దిగ్విజయ



యాత్రను సాగించి తిరుగు ప్రయాణంలో పెనుగొండ సమీపంలో ఉన్న ఒక ఉద్యాన వనంలో బస చేశాడు. ద్వితీయ స్వర్గంలా కనిపిస్తున్న ఆ పట్టణం గురించి విని చూడవలెనని ఆతృత పడ్డాడు. అది తెలుసుకున్న పెనుగొండలో ప్రముఖులైన వైశ్యులు రాజుకు అమూల్యమైన బహుమతులు ఇచ్చి తమ పట్టణాన్ని దర్శించి, తమ ఆతిధ్యాన్ని స్వీకరించమని కోరారు. మహారాజు విష్ణువర్ధనుడు ఆనందంతో తన పరివారంతో బయలుదేరి మొదట నగరేశ్వర స్వామిని దర్శించి, తీర్ధ ప్రసాదాలు స్వీకరించి నగర దర్శనానికి సాగారు. విష్ణువర్ధన మహారాజుని చూడాలని ప్రజలు వీధులు యందు బారులు తీరి నిలబడి ఉన్నారు. క్రమంగా రాజు గారు కుసుమశ్రేష్ఠి నివసించే వీధిలోనికి ప్రవేశించారు. ఆ సాయంసమయంలో వాసవాంబ నగరేశ్వర స్వామి దర్శనానికి చెలికత్తెలతో దేవాలయానికి బయలుదేరింది. అపురూప లావణ్య సౌందర్యంతో మెరుపుతీగలా సాగిన

ఆ కన్యక రూపం విష్ణువర్ధనుడుని సమ్మోహితుడను చేసింది. అప్సరసల అందాన్ని తలదన్నే ఆ మంగళ స్వరూపిణి ఎవరు వివాహితయా..లేక కన్యక అంటూ అక్కడ ఉన్న వైశ్య పుత్రులను అడిగాడు. వారు రాజుగారి ఆంతర్యం కనుక్కొని కొంచెం భయంతో సమాధానం తెలుపుతూ, ఆమె సాక్షాత్తు ఆ జగదీశ్వరి వర పుత్రిక వాసవి అంటూ ఆ కన్యక జన్మవృత్తాంతం తెలియచేసారు. విష్ణువర్ధనుని హృదయ ఫలకంపై ఆమె రూపం చెదరటం లేదు. ఆమెను మోహించిన వాడై ఆ కన్యకను పొందాలనే నిశ్చయంతో ఉన్నాడు. రాజు గారి అభీష్టాన్ని గమనించిన వారి మంత్రి విజయసింహుడు వియ్యంతోనైనా, కయ్యంతోనైనా సరే మహారాజా ఆ కన్యతో మీకు పెండ్లి ఏర్పాట్లు కావిస్తానని



పలికాడు. మరునాడు కుసుమశ్రేష్ఠిని పిలిపించి రాజు గారి కోరికను వినిపించాడు. అపుడు మా వారి సమ్మతం, కన్యక అంగీకారం తెలుసుకుని మీకు తెలియచేస్తానని బదులు పలికాడు. అదేవిధంగా కుసుమశ్రేష్ఠి తన బంధువులను, ప్రముఖులను సమావేశపరచి కర్తవ్యం తెలియచేయమని అడిగాడు. వారిలో కొంతమంది మహారాజు అల్లుడుగా దొరకడం అదృష్టమని అంటే, విజ్ఞులైన మరి కొందరు రాజు గారి కోరిక తగదని, అన్యకులస్తుడు ఎంత గొప్పవాడైనా కన్యకను ఇచ్చుట మంచిది కాదని తీర్మానించారు. కానీ సైన్యసమేతంగా ఉన్న రాజు నుండి ప్రమాదం ఎదుర్కొనడానికి ఉపాయం అలోచించి త్వరలో మా యొక్క అభిప్రాయాన్ని తెలియచేస్తామని తెలిపారు.

విష్ణువర్ధన మహారాజు రాజధానికి చేరుకున్న మరునాడు వైశ్యులందరూ వారి కుల గురువైన



భాస్కరాచార్యులను కలిసి వారి సలహా మేరకు ఒక మహాసభ జరుపుకుని పరిస్థితిని చర్చించుకున్నారు. **612** గోత్రికులు రాజు కోరికను మన్నించినా పర్లేదు అని అన్నారు. కాని **102** గోత్రికులు వర్ణ సంకరణానికి ఒప్పుకోలేదు. ధర్మాన్ని కాపాడుకోవడానికి రాజు గారికి కన్యను ఇవ్వడం కుదరదని భాస్కరాచార్యులు రాజుగారికి రాయభారం పంపారు. కామమనస్కుడై,



వికల హృదయుడై ఉన్న రాజు ఏది ఏమైననూ కన్యక నా భార్య కావలసినదే నా కోరికను ఆపడం మీ వల్ల కాదు అని బెదిరించారు. రాజు గారి నుండి రాబోయే ఆపదకు భయపడి **612** గోత్రాలవారు కన్యకను రాజుగారికి ఇచ్చి వివాహం చేసి ప్రాణాలు కాపాడుకుందాం అని పలికారు. అపుడు భాస్కరాచార్యుల వారు వాసవి కన్యక జన్మ వృత్తాంతము

తెలిపి, కుల ధర్మాన్ని నిలబెట్టడానికై వాసవితో పాటు మీరు కూడా అగ్ని ప్రవేశం చేయాలని



కోరారు. వారు వాసవిని అభిప్రాయం కోరగా మూర్ఖుడైన, కామమోహితుడైన మహారాజు కోరికను మన్నించను. పెద్దలు అనుమతిస్తే అగ్నిప్రవేశం చేస్తానని పలుకుచూ, అగ్ని ప్రవేశానికి జంకుతున్న 612 గోత్రాలవారిని ఊరు విడిచి వెళ్ళమని ఆజ్ఞాపించింది. నాతో పాటు అగ్రిప్రవేశం చేస్తున్న ఈ 102 గోత్రాల వారు మోక్షం పొందుతారని కూడా పలికింది. దు:ఖ భారంతో ఉన్న వారికి తన విశ్వరూపం దర్శింపచేసింది. ఎన్నో బోధనలు చేసింది. ఏడు పగళ్ళు, ఏడు రాత్రులు తన దివ్య దర్శనం తో పాటు ఉపదేశాలను బోధించింది. ఆపై 103 అగ్ని



గుండాలు సిద్ధం చేయబడ్డాయి. కడసారిగా అందరూ నగరేశ్వర స్వామిని ప్రార్ధించుకున్నారు. వాసవి అగ్ని ప్రవేశం చేయబోతూ ఎవరి మూలంగా ఈ 102 గోత్రిల వారు నాతో అగ్నికి ఆహుతి అవుతున్నారో ఆ మూలకారకుడు ఈ వార్త విన్నంటనే తలపగిలి చనిపోవుగాక అని శపించింది.



అంతేకాక ఈ 102 గోత్రాలవారు ఆర్యవైశ్యులై సిరిసంపదలతో తులతూగుతూ వర్ధిల్లితూ చరితార్థులవుతారని దీవెనలు ఇచ్చింది. కన్నులు కన్నీరు నిండగా ధర్మరక్షణార్ధియై క్రీస్తుపూర్వం 2628వ సంవత్సరం మాఘశుద్ధ విదియ నాడు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి అగ్నిగుండంలో ప్రవేశించింది. ఆ సమయంలో శంకరుడు ప్రత్యక్షమై ఆమెను తన తొడపై కూర్చుండబెట్టికుని అగ్నిగుండం మధ్యలో ప్రకాశిస్తూ కనిపించారు. కన్యగా నిలిచి ధర్మ సంస్థాపనార్ధం అగ్ని దీప్తియై వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవి చరిత్ర పుణ్యప్రదమైనది.



వ్యాసకర్త:
An.VJF* తిరివీధి వరలక్ష్మీ